సమగ్ర సమాచార పత్రిక
www.mudranews.in
# ముద్ర
హైదరాబాద్
శనివారం, 13.06.2026
www.mudranews.in | @mudranews
సంపుటి:13 సంచిక: 222
పేజీలు: 06 వెల: రూ. 5

# యుద్ధానికి ముగింపు?

## అమెరికా శాంతి డీల్ కు ఇరాన్ ఓకే

- నాలుగు నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి బ్రేక్
- హర్మూజ్ జలసంధి ఇక అందరిది
- ఇరాన్, అమెరికా మధ్య శాంతి ఒప్పంద సంతకాలు



నాలుగు నెలలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరపడేలా అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరినట్లు సమాచారం. ఈ ఒప్పందంతో హర్మూజ్ జలసంధి వినియోగంపై ఉన్న ఆంక్షలు తొలగనున్నాయి. శాంతి డీల్‌కు ఇరాన్ అంగీకరించగా, ఇరు దేశాల ప్రతినిధులు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసినట్లు తెలుస్తోంది. దీంతో ప్రాంతీయ ఉద్రిక్తతలు తగ్గి, అంతర్జాతీయ చమురు రవాణాకు ఊరట లభించే అవకాశం ఉంది. -ముద్ర డెస్క్:

# సద్ది తెచ్చుకొని.. స్థానికులతో కలిసి

## బువ్వ తింటూ.. టిఫిన్ బైఠక్‌లో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్

- రేకొండ స్కూల్ క్లీన్ పై చర్చించిన బండి సంజయ్
- కరీంనగర్ ఎంపీ సెగ్మెంట్ లోని స్కూళ్లలో టిఫిన్ బైఠక్
- సిరిసిల్ల టౌన్ లోని ఉన్నత పాఠశాలను 'క్లీన్' చేయనున్న కేంద్ర మంత్రి

02



# కాంగ్రెస్‌కు రోజులు దగ్గరపడ్డాయి

## తదుపరి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు డిపాజిట్లు కూడా రావు

- ప్రజాధనాన్ని విలాసాలకు ఖర్చు చేస్తున్నారు
- విద్యార్థులు, రైతులకు నిధులు లేవా?
- మెస్సీ, అందాల పోటీల పేరుతో కోట్ల రూపాయల దుబారా
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు

02



# ప్రజల తీర్పే చరిత్రను మార్చింది

## జనసేన అధినేత, ఏపీ డిప్యూటీసీఎం పవన్ కళ్యాణ్

- బాధ్యత కోసమే కూటమి ఏర్పాటు
- జనసేనకు 100% స్ట్రైక్ రేట్
- హామీల అమలుకు కట్టుబడి ఉన్నాం
- ప్రజలే అంతిమ న్యాయనిర్ణేతలు

02



# కేంద్రం ఓట్ల తొలగింపు కుట్ర

## కాంగ్రెస్ బలంగా ఉన్న చోట ఓట్ల తొలగింపునకు స్కెచ్



- 30 నుంచి 35 శాతం ఓట్లను 'ఫేక్' పేరిట లేపేసే ప్లాన్
- బిహార్, బెంగాల్ ఫార్ములాను ఇక్కడా ప్రయోగిస్తున్నారు
- కేంద్ర దర్యాప్తు సంస్థలతో ప్రతిపక్ష ప్రభుత్వాలపై దాడి
- పాలేరు 'బి.ఎల్.ఏ'ల శిక్షణ శిబిరంలో మంత్రి పొంగులేటి నిప్పులు

02


# మహా సంగ్రామం

## మహిళల టీ–20 వరల్డ్ కప్‌కు రంగం సిద్ధం

- నేటి నుంచి ఆట మరూ
- విజేత జట్టుకు భారీగా రూ.21.8 కోట్ల నగదు
- రన్నరప్ కు రూ.11 కోట్లు రివార్డ్
- లీగ్ ఆడిన ప్రతి జట్టుకు రూ.6.56 కోట్ల నగదు

*మహిళల క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న విమెన్స్ టీ20 టోర్నీ నేటి నుంచి ప్రారంభం కానుంది. ప్రపంచంలోని అగ్రశ్రేణి జట్లు బరిలోకి దిగుతుండటంతో పోటీలు ఉత్కంఠభరితంగా సాగనున్నాయి. కప్ కోసం జట్లు సమరశంఖం పూరించగా, అభిమానుల్లో ఇప్పటికే క్రికెట్ జోష్ నెలకొంది. ఈ టోర్నీలో విజేత జట్టుకు భారీగా రూ. 21.8 కోట్ల నగదు బహుమతితో పాటు ప్రతిష్ఠాత్మక ట్రోఫీ అందజేయనున్నారు. రన్నరప్ జట్టుకు రూ. 11 కోట్ల ప్రైజ్ మనీ ప్రకటించారు. అలాగే లీగ్ దశలో పాల్గొన్న ప్రతి జట్టుకు రూ. 6.56 కోట్ల నగదు ప్రోత్సాహకంగా ఇవ్వనున్నారు. భారీ రివార్డులు, ఉత్కంఠభరిత పోరాటాలతో మహిళల టీ20 మహా సంగ్రామం అభిమానులకు కనువిందు చేయనుంది.*





# కాంగ్రెస్‌లో ముదిరిన వర్గపోరు!

## ఆడియో లీక్‌తో తెలంగాణలో కొత్త కలకలం

- పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌పై విమర్శల దుమారం
- అధికార పార్టీలో ముదిరిన అంతర్గత వర్గపోరు
- సొంత నేతలే కాంగ్రెస్‌కు తలనొప్పిగా మారారా?
- మీనాక్షి వివాదం తర్వాత మరో సంక్షోభం
- లీక్ రాజకీయాలతో కాంగ్రెస్‌లో పెరుగుతున్న విభేదాలు
- పార్టీ క్రమశిక్షణపై ప్రశ్నలు లేవనెత్తిన ఆడియో
- హైకమాండ్ జోక్యం కోరుతున్న కాంగ్రెస్ శ్రేణులు
- పదవుల రాజకీయాలపై సీనియర్ నేతల అసంతృప్తి
- విపక్షాల కంటే సొంత శత్రువులే ప్రమాదమా?

**ముద్ర డెస్క్ :** తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. ప్రభుత్వ పరిపాలన ఒకవైపు సాగుతుండగా, మరోవైపు పార్టీ నేతల మధ్య పెరుగుతున్న వర్గపోరు అధిష్టానానికి సవాలుగా మారుతోంది. ఇటీవల మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ వివాదం ఇంకా చల్లారకముందే, ఇప్పుడు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను లక్ష్యంగా చేసుకున్నట్లు భావిస్తున్న ఆడియో లీక్ వ్యవహారం పార్టీని తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టింది.

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఓ ఆడియో క్లిప్‌లో ప్రభుత్వ విప్, సీనియర్ కాంగ్రెస్ నేత మహ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడినట్లు ప్రచారం జరుగుతోంది. దాదాపు మూడు నెలల క్రితం జరిగిన సంభాషణగా భావిస్తున్న ఈ ఆడియోలో పార్టీ వ్యవహారాలపై, ముఖ్యంగా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమైందని తెలుస్తోంది. పదవుల కేటాయింపులు, పార్టీ వ్యవస్థాపక విధానాలపై విమర్శలు వినిపించడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీసింది.

### ఆధిపత్య పోరులో భాగమేనా?

పార్టీలో పీసీసీ చీఫ్ పదవిని కేంద్రంగా చేసుకుని సాగుతున్న ఆధిపత్య పోరాటమే ఈ వివాదాల వెనుక ప్రధాన కారణమన్న అభిప్రాయం వ్యక్తం మవుతోంది. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనలో నిమగ్నమై ఉండగా, పార్టీ సంస్థాగత వ్యవహారాలపై కొందరు సీనియర్ నేతలు అసంతృప్తితో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. తమను పక్కనబెట్టి కొత్తగా పార్టీలో చేరిన వారికి లేదా జూనియర్ నేతలకు ప్రాధాన్యం ఇస్తున్నారనే భావన పాత కాంగ్రెస్ వర్గాల్లో పెరిగినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పీసీసీ చీఫ్ ప్రతిష్ఠను దెబ్బతీయడమే లక్ష్యంగా కొందరు ఆడియో లీక్‌లను ఆయుధాలుగా ఉపయోగిస్తున్నారన్న **మిగతా 02లో**

# దద్దరిల్లిన దిల్‌సుఖ్ నగర్

## 20వేల పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ చేయాలంటూ నిరుద్యోగుల ధర్నా



- దిల్‌సుఖ్‌నగర్‌లో భారీ ధర్నా
- పోలీసులు-అభ్యర్థుల మధ్య ఉద్రిక్తత
- ఏజ్ లిమిట్ పెంచాలని డిమాండ్
- నిరుద్యోగుల ఆందోళనతో ట్రాఫిక్ జామ్

02

# సమ్మక్క–సారక్క ప్రాజెక్టుకు కీలక ముందడుగు

## ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయితో మంత్రి ఉత్తమ్ భేటీ

- సమ్మక్క–సారక్క ప్రాజెక్టు ఎన్ఓసీ కోసం తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక చొరవ
- అంతర్రాష్ట్ర సత్సంబంధాలతో ప్రాజెక్టు అనుమతులకు వేగం
- సానుకూలంగా స్పందించిన ఛత్తీస్‌గఢ్ సీఎం
- సర్వే ఖర్చుల కోసం రూ.9.883 కోట్లు విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం
- ముంపు ప్రభావిత భూములకు చట్టబద్ధ పరిహారం చెల్లించేందుకు సిద్ధం
- 4.40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు భారీ ఊతం
- రామప్ప–పాకాల లింక్ కాలువ ద్వారా అదనంగా 30 వేల ఎకరాలకు సాగునీరు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

02



# పవన్ సభకు అందుకే అనుమతివ్వలేదు

## శాంతిభద్రతల కారణంగానే అనుమతి నిరాకరణ

రాజ్యసభ ఎన్నికల వ్యవహారంలో బీజేపీపై సీఎం రేవంత్ తీవ్ర ఆరోపణలు

02

- ఓటు చోరీ నుంచి సీటు చోరీ వరకు బీజేపీ
- కిషన్‌రెడ్డి తెలంగాణ కోసం పోరాడటం లేదు
- హిట్లర్ నాకు ఆదర్శం కాదు.. బీజేపీ తీరుపైనే విమర్శలు



# స్వర్ణాంధ్ర శ్వాసగా కూటమి పాలన

## వెంటిలేటర్‌పై రాష్ట్రానికి కేంద్రం ఆక్సిజన్


రెండేళ్ల విజయాలను వివరించిన ఏపీ సీఎం చంద్రబాబు

- కూటమి పాలనతో ఏపీ గాడిన పడింది
- హామీల అమలుతో నమ్మకం నిలబెట్టుకున్నాం
- డబుల్ ఇంజిన్ సర్కార్ ఫలితాలివే
- పోలవరం, అమరావతికి కేంద్రం అండ
- గత పాలనతో రాష్ట్రం తీవ్ర నష్టాలు
- మోదీ నేతృత్వంలో దేశం పురోగతి



**ముద్ర, తిరుపతి:** రాష్ట్రం ఆర్థికంగా తీవ్ర సంక్షోభంలో ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వం ఆక్సిజన్‌లా అండగా నిలిచి ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తైన సందర్భంగా తిరుపతి సమీపంలోని దామినేడులో నిర్వహించిన 'రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం' బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. **మిగతా 02లో**

ఇదీ AI ముద్ర



సమగ్ర సమాచార పత్రిక

ముద్ర

శనివారం 13.06.2026

www.mudranews.in | @mudranews



సమయానికి భోజనం చేయండి



ఎక్కువసేపు ఖాళీ కడుపుతో ఉండకండి. సమయానికి తినడం వల్ల గ్యాస్ట్రిక్ యాసిడ్ నియంత్రణలో ఉంటుంది.

# సద్ది తెచ్చుకుని.. స్థానికులతో కలిసి



**ముద్ర, కరీంనగర్:**
కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్ జిల్లా రేకొండ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. 'స్వచ్ఛ పాఠశాల' కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు, కార్యకర్తలతో కలిసి 'టిఫిన్ బైఠక్'నిర్వహించి, ప్రభుత్వ పాఠశాలలను శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల సమస్యలను తెలుసుకున్న బండి సంజయ్, విద్యార్థుల డైనింగ్ హాల్ నిర్మాణానికి రూ.5 లక్షలు, ప్రాథమిక పాఠశాల తరగతి గదులు మరియు కుల సంఘాల భవనాల నిర్మాణానికి రూ.20 లక్షల సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. తొలి విడతగా రూ.10 లక్షలు విడుదల చేస్తానని తెలిపారు.
విద్యార్థులతో ముచ్చటించిన ఆయన, టెన్త్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ ఏడాది కూడా ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివే విద్యార్థులందరికీ ఉచిత సైకిళ్లు అందిస్తామని ప్రకటించారు. అదేవిధంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని పలు గ్రామాల్లో బీజేపీ కార్యకర్తలు, స్థానికులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు టిఫిన్ బైఠక్ నిర్వహించి పాఠశాలల పరిశుభ్రత కోసం కార్యాచరణ రూపొందించారు. రేపు స్వయంగా చీపురు, బకెట్లు, క్లాత్‌లతో పాఠశాలలను శుభ్రం చేయనున్నట్లు తెలిపారు. సిరిసిల్లలోని కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూడా బండి సంజయ్ పాల్గొని స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

# న్యూస్ క్లిక్‌పై కేసును కొట్టివేయడం హర్షణీయం


### ఇది జర్నలిస్టులకు నైతిక విజయమన్న ఐజేయూ

**ముద్ర, విజయవాడ/ చండీఘర్/ హైద్రాబాద్:**
న్యూస్‌క్లిక్ పోర్టల్, ఆ సంస్థ ఎడిటర్ ప్రబీర్ పురకాయస్థపై ఢిల్లీ పోలీసుల ఆర్థిక నేరాల విభాగం నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌తో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కేసులను ఢిల్లీ హైకోర్టు కొట్టివేయడాన్ని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) స్వాగతించింది. ఈ తీర్పు దేశంలో మీడియా స్వేచ్ఛకు, స్వతంత్ర జర్నలిజానికి నైతిక విజయమని ఐజేయూ అభిప్రాయపడింది. ఐజేయూ అధ్యక్షుడు బల్వీందర్ సింగ్ జమ్మూ, ప్రధాన కార్యదర్శి డి. సోమసుందర్, ఉపాధ్యక్షుడు వై. నరేందర్ రెడ్డి సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో స్వతంత్ర గొంతులను అణచివేయడానికి ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలకు ఈ తీర్పు గట్టి హెచ్చరికగా నిలిచిందన్నారు. రైతుల ఉద్యమం వంటి ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకొచ్చిన న్యూస్‌క్లిక్‌ను లక్ష్యంగా చేసుకుని తప్పుడు కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు.
ప్రబీర్ పురకాయస్థపై యూఏపీఏ వంటి కఠిన చట్టాలను ప్రయోగించి అరెస్టు చేయడం, పలువురు జర్నలిస్టులను వేధించడం వల్ల న్యూస్‌క్లిక్‌కు చెందిన వందలాది మంది ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఐజేయూ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ కేసులను తాము మొదటి నుంచే వ్యతిరేకించామని, న్యూస్‌క్లిక్‌కు మద్దతుగా ప్రజాభిప్రాయాన్ని కూడగట్టేందుకు కృషి చేశామని తెలిపింది. ఢిల్లీ హైకోర్టు తీర్పు ద్వారా చట్ట దుర్వినియోగాన్ని ఎత్తిచూపిందని పేర్కొన్న ఐజేయూ, స్వతంత్ర జర్నలిస్టులపై వేధింపులు నిలిపివేయాలని, న్యూస్‌క్లిక్‌పై ఉన్న ఇతర కేసులను కూడా వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది.

# ప్రజల తీర్పే చరిత్రను మార్చింది

**ముద్ర డెస్క్:**
ప్రజలు కేవలం ఓటే కాదు.. చరిత్ర రాస్తారని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. 2024లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో రాష్ట్రానికి మళ్లీ కొత్త ఆశలు వచ్చాయని, ఆ తీర్పు ఒక తరం భవిష్యత్తుకు నమ్మకం కలిగించిందన్నారు. ప్రజలు మౌనంగా కనిపించినా.. చరిత్రను మార్చగలరని నిరూపించారన్నారు.ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా 'రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం' పేరుతో తిరుపతి సమీపంలోని దామినేడులో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, కూటమి నేతలు హాజరయ్యారు.
ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. 'రెండేళ్ల క్రితం కేవలం అధికారం కాదు.. బాధ్యత ఇచ్చారు. చారిత్రక విజయానికి కారణమైన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు. అహంకారం, విధ్వంసంపై.. ప్రజాస్వామ్యం సాధించిన విజయం ఇది. ఏపీ పునర్నిర్మాణం కోసం ఏర్పడిన కూటమి ఇది. అధికారం పంచుకోవడానికి కాదు.. బాధ్యత పంచుకునేందుకు కూటమి ఏర్పడింది. కూటమిలో జనసేన 21 సీట్లతో సరిపెట్టుకున్న సందర్భంలో చాలా మంది విమర్శించారు. కానీ, ప్రజల ఆశీర్వాదంతో వంద శాతం స్ట్రైక్ రేట్ సాధించాం. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం. పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి అత్యంత నిబద్ధతతో పనిచేస్తున్నాం. ఎన్నికైన ప్రధానిగా నిరంతరాయంగా సుదీర్ఘకాలం కొనసాగిన మోదీకి అభినందనలు. ఎన్డీయే సమష్టి కృషితో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఆపగలిగాం. దురదృష్టవశాత్తూ ప్రమాదం జరిగి 9 మంది ప్రాణాలు కోల్పోయారు. దుర్ఘటన జరిగినందున ఈనెల 9న జరగాల్సిన కార్యక్రమం ఇవాళ జరుపుకొంటున్నాం. ప్రజాస్వామ్యంలో అంతిమ న్యాయనిర్ణేతలు ప్రజలే'' అని డిప్యూటీ సీఎం అన్నారు. కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# సమ్మక్క–సారక్క ప్రాజెక్టుకు కీలక ముందడుగు



**ముద్ర, తెలంగాణ బ్యూరో:**
గోదావరి నదిపై నిర్మించనున్న సమ్మక్క–సారక్క బ్యారేజ్ (సమ్మక్క సాగర్) ప్రాజెక్టు అనుమతుల సాధనలో కీలక పురోగతి నమోదైంది. తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయితో సమావేశమై ప్రాజెక్టుకు అవసరమైన ఎన్‌ఓసీ జారీ చేయాలని అధికారికంగా విజ్ఞప్తి చేశారు.
ఈ సందర్భంగా ఛత్తీస్‌గఢ్ సీఎం సానుకూలంగా స్పందించి అంశాన్ని సహానుభూతితో పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుతం కేంద్ర జల సంఘంలోని అంతర్ రాష్ట్ర వ్యవహారాల డైరెక్టరేట్ అనుమతి మాత్రమే పెండింగ్‌లో ఉందని, ఎన్‌ఓసీ లభిస్తే డీపీఆర్ తుది ఆమోదానికి మార్గం సుగమమవుతుందని పేర్కొన్నారు.
సమ్మక్క–సారక్క బ్యారేజ్ ద్వారా గోదావరి నుంచి 46.96 టీఎంసీల నీటిని వినియోగించి ఎస్సారెస్పీ స్టేజ్–2 కింద 4.40 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడంతో పాటు మరో 30 వేల ఎకరాలకు కొత్తగా సాగునీరు అందించనున్నారు. అలాగే ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల వందలాది గ్రామాలకు తాగునీటి ప్రయోజనం కలగనుంది.
రెండు రాష్ట్రాల మధ్య సానుకూల వాతావరణం నెలకొనడంతో ఎన్‌ఓసీ త్వరలోనే లభిస్తుందనే ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు. దీంతో ప్రాజెక్టు అమలుకు ఉన్న చివరి ప్రధాన పరిపాలనా అడ్డంకి తొలగిపోయే అవకాశం ఉందన్నారు.

# దద్దరిల్లిన దిల్‌సుఖ్ నగర్

**ముద్ర, తెలంగాణ బ్యూరో :**
హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా గుడి పరిసర ప్రాంతాలు శుక్రవారం ఉదయం తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల సంఖ్యను భారీగా పెంచాలంటూ వందలాది మంది నిరుద్యోగ అభ్యర్థులు రోడ్డుపైకి వచ్చి అకస్మాత్తుగా ధర్నాకు దిగారు. కానిస్టేబుల్ ఉద్యోగాల నోటిఫికేషన్‌లో పోస్టుల సంఖ్యను ప్రస్తుతం ఉన్న 5 వేల నుండి 20 వేలకు పెంచాలని నిరుద్యోగులు డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని నిరసనకారులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులకు, నిరుద్యోగ అభ్యర్థులకు మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. రోడ్డుపై బైఠాయించిన అభ్యర్థులను పోలీసులు బలవంతంగా వాహనాల్లోకి ఎక్కించి పోలీస్ స్టేషను తరలించారు. ఈ క్రమంలో ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది.
ఈ సందర్భంగా నిరుద్యోగ సంఘాల నాయకులు, అభ్యర్థులు ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం 5 వేల ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేస్తామని చెప్పడం నిరుద్యోగులను నట్టేట ముంచడమే అని మండిపడ్డారు. ఏళ్ల తరబడి కోచింగ్ తీసుకుంటూ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్న తమకు ఈ అరకొర పోస్టులు ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. పోస్టుల సంఖ్య పెంచడంతో పాటు, పోలీసు నియామకాల్లో వయోపరిమితి సడలింపుపై ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని అభ్యర్థులు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన వయోపరిమితి సడలింపులను ఈ ప్రభుత్వం ఎందుకు తగ్గించిందో సమాధానం చెప్పాలన్నారు. తక్షణమే ఏజ్ లిమిట్ పెంచకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని, నోటిఫికేషన్లను సవరించి 20 వేల కానిస్టేబుల్ పోస్టులతో కొత్త నోటిఫికేషన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

# దోచుకోవడం.. దాచుకోవడం బీఆర్ఎస్ నైజం

### సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ముద్ర, హైదరాబాద్ :**
గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, కేజీబీవీలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యా సంస్థల విద్యార్థులకు సదుపాయాల కల్పన కోసం చేపట్టిన కొనుగోళ్లపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రూ.687.78 కోట్ల టెండర్‌ను రూ. 2,000 కోట్ల కుంభకోణంగా చిత్రీకరించడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని విమర్శించారు. టెండర్ ప్రక్రియ పూర్తిగా ఈ–ప్రొక్యూర్‌మెంట్ ద్వారా పారదర్శకంగా నిర్వహించామని, దేశవ్యాప్తంగా 27 సంస్థలు పోటీపడి పనులు దక్కించుకున్నాయని తెలిపారు.
బీఆర్ఎస్ పాలనలో LIDCAPకు కేవలం రూ.40.21 లక్షల పనులు మాత్రమే ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలోనే రూ.51 కోట్ల పనులు కేటాయించిందన్నారు. 27 లక్షల మంది విద్యార్థులకు యూనిఫాంలు, బూట్లు, బ్యాగులు, బెడ్డింగ్ కిట్లు తదితర సమగ్ర సదుపాయాలు అందిస్తున్నామని చెప్పారు. డైట్, కాస్మెటిక్ ఛార్జీలు పెంచడంతో పాటు విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. అక్రమాలు జరిగాయని ఆరోపిస్తే ఆధారాలు చూపాలని, లేకపోతే ఆరోపణలు వెనక్కి తీసుకోవాలని హరీశ్ రావుకు సవాల్ విసిరారు.




# కేంద్రం ఓట్ల తొలగింపు కుట్ర

### పాలేరు 'బి.ఎల్.ఏ'ల శిక్షణ శిబిరంలో మంత్రి పొంగులేటి నిప్పులు

### కాంగ్రెస్ బలంగా ఉన్న చోట ఓట్ల తొలగింపునకు స్కెచ్

### కేంద్ర దర్యాప్తు సంస్థలతో ప్రతిపక్ష ప్రభుత్వాలపై దాడి

**ముద్ర, ఖమ్మం :**
మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్న ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. బీహార్, పశ్చిమ బెంగాల్‌లో అమలు చేసిన విధానాన్నే తెలంగాణలోనూ ప్రయోగించేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందన్నారు. రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను అక్రమంగా తిరస్కరించి ఒక సీటును దొంగిలించారని ఆరోపించిన ఆయన, సీబీఐ, ఈడీ, ఐటీ సంస్థలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను అస్థిరపర్చేందుకు కేంద్రం కుట్రలు పన్నుతోందన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించిన మంత్రి, ప్రతి ఓటును కాంక్రీట్ గోడలా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ నాయకత్వానికి అండగా నిలిచి ఎస్ఐఆర్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, పీసీసీ ప్రతినిధి సుధాకర్, ఖమ్మం టౌన్ ప్రెసిడెంట్, ఏదులాపురం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, 291 బూత్‌ల బి.ఎల్.ఏలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో ముదిరిన వర్గపోరు!

(మొదటి పేజీ తరువాయి)
వాదనలు వినిపిస్తున్నాయి.

**మీనాక్షి వివాదంలోనూ అంతర్గత హస్తం?**
ఇటీవల మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ వ్యవహారం కూడా పార్టీ అంతర్గత విభేదాలపై అనుమానాలకు తావిస్తోంది. తెలంగాణకు సంబంధించిన పాత కోర్టు కేసు వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదనే కారణంతో ఆమె నామినేషన్ రద్దయింది. అయితే ఆ కేసుకు సంబంధించిన సమాచారం తెలంగాణ కాంగ్రెస్‌లోని కొందరి ద్వారా ప్రత్యర్థులకు చేరిందంటూ బీజేపీ నేత కైలాష్ విజయవర్గీయ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా సంచలనం సృష్టించాయి. దీంతో సొంత పార్టీ నాయకులే తమ నేతలను దెబ్బతీస్తున్నారన్న చర్చ మరింత బలపడింది.

**హైకమాండ్ జోక్యం తప్పదా?**
తాజా పరిణామాలు తెలంగాణ కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలు తీవ్రస్థాయికి చేరిన సంకేతాలుగా కనిపిస్తున్నాయి. ఒకవైపు పీసీసీ చీఫ్‌పై వ్యతిరేక ప్రచారం, మరోవైపు టికెట్లు, పదవుల కోసం స్థానిక స్థాయిలో కొనసాగుతున్న పోటీ పార్టీ శ్రేణుల్లో గందరగోళానికి కారణమవుతోంది. ఒకరిపై ఒకరు నిఘా పెట్టుకోవడం, ఫోన్ సంభాషణలను రికార్డు చేసి బయటకు లీక్ చేయడం వంటి పరిణామాలు పార్టీ క్రమశిక్షణపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.
ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్‌కు బయట ఉన్న రాజకీయ ప్రత్యర్థుల కంటే, పార్టీ అంతర్గత విభేదాలే పెద్ద సవాలుగా మారుతున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అధికారంలో ఉన్నామనే ధీమాతో ఈ పరిణామాలను అధిష్టానం నిర్లక్ష్యం చేస్తే, భవిష్యత్తులో అవి ప్రభుత్వ పనితీరుపై కూడా ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. హైకమాండ్ తక్షణమే జోక్యం చేసుకుని విభేదాలను పరిష్కరిస్తుందా? లేక ఈ వర్గపోరు మరింత ముదురుతుందా? అన్నది ఇప్పుడు కాంగ్రెస్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# స్వర్ణాంధ్ర శ్వాసగా కూటమి పాలన

(మొదటి పేజీ తరువాయి)
రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో కలిసి 2024 ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్లామని, వారి ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం ఏర్పడిందని చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వ విధ్వంసకర పాలనతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని, పరిశ్రమలు వెళ్లిపోయాయని, వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయని విమర్శించారు.

**హామీల అమలుతో విశ్వాసం నిలబెట్టుకున్నాం**
ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికల హామీల అమలులో వెనుకడుగు వేయలేదని సీఎం స్పష్టం చేశారు. సంపద సృష్టించే ప్రభుత్వానికే సంక్షేమం పంచే నైతిక హక్కు ఉంటుందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని స్థాయిలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు.

**కేంద్రం అండతో కీలక ప్రాజెక్టులకు ఊపు**
పోలవరం, అమరావతి, విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ వంటి అంశాల్లో కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని తెలిపారు. విశాఖ, అమరావతి, తిరుపతిని అభివృద్ధి కేంద్రాలుగా చేసుకుని అన్ని జిల్లాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని వెల్లడించారు.

**ఎన్టీఆర్ భరోసా అతిపెద్ద సంక్షేమ పథకం**
ఎన్టీఆర్ భరోసా దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమమని చంద్రబాబు పేర్కొన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు లభించని సందర్భాల్లో ప్రభుత్వం అండగా నిలుస్తోందని, పీ4 కార్యక్రమం ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గించే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు.

**మోదీ నాయకత్వంలో దేశం పురోగతి**
ప్రధాని నరేంద్ర మోదీని ఓటమి ఎరుగని నాయకుడిగా అభివర్ణించిన చంద్రబాబు, గత 12 ఏళ్లలో దేశం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకెళ్లిందన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల రాష్ట్రానికి విశేష ప్రయోజనాలు చేకూరుతున్నాయని చెప్పారు. ఈ సభలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు పాల్గొన్నారు.

# రేవంత్ పాలనకు రోజులు దగ్గరపడ్డాయి

**ముద్ర, కరీంనగర్ :**
రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనకు రోజులు దగ్గర పడ్డాయని మాజీ మంత్రి హరీశ్ రావు హెచ్చరించారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని జోస్యం చెప్పారు. తమిళనాడు, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు అధికారం కోల్పోయాయని గుర్తు చేశారు. శుక్రవారం కరీంనగర్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి.. జూబ్లీహిల్స్ ప్యాలెస్ చాలదని రూ. వంద కోట్లతో ఇంకో ప్యాలస్ నిర్మించారని ఆరోపించారు.ఇంటి సమీపంలో హెలికాప్టర్ చాలదని రూ. ఐదు కోట్లతో ఎయిర్ బస్ తెచ్చుకుంటున్నారని మండిపడ్డారు. ఫుట్ బాల్ సోకుల కోసం మెస్సీకి రూ.100 కోట్లు ఖర్చు పెట్టారని ఆరోపించారు. అందాల పోటీల కోసం మరో రూ.100 కోట్లు ఖర్చు చేశారని వివరించారు. ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగితే ఇక్కడి నుంచి అక్కడికి మూటలు పంపటానికి నగదు ఉంటుందన్నారు. కానీ విద్యార్థులు, రైతులకు ఇవ్వటానికి మాత్రం డబ్బులు ఉండవా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు చరకలంటించారు.

# పవన్ సభకు అందుకే అనుమతివ్వలేదు

**ముద్ర, న్యూఢిల్లీ :**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీజేపీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ వ్యవహారంలో రిటర్నింగ్ అధికారి బీజేపీ కార్యకర్తలా వ్యవహరించారని ఆరోపించారు. బీజేపీ నేతలు ఉత్తర కొరియా పాలకుడు కిమ్ జాంగ్ ఉన్ ను ఆదర్శంగా తీసుకుని వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తెలంగాణ ప్రయోజనాల కోసం కేంద్రంలో గట్టిగా పోరాడటం లేదని రేవంత్ విమర్శించారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణకు అవసరమైన భూభాగం సాధించేందుకు బీజేపీ ఎంపీలు ఒత్తిడి తేవాలని సూచించారు. రీజినల్ రింగ్ రోడ్ (ఆర్‌ఆర్‌ఆర్) అంశంలో కూడా కిషన్ రెడ్డి అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు.ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సభకు అనుమతి నిరాకరించిన అంశంపై స్పందిస్తూ శాంతిభద్రతల కారణంగానే అనుమతి ఇవ్వలేదని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా తెలంగాణలో పర్యటించే, సభలు నిర్వహించే స్వేచ్ఛ ఉందని స్పష్టం చేశారు. తాను ఎప్పుడూ హిట్లర్‌ను ఆదర్శంగా చెప్పలేదని, ప్రజాస్వామ్యవాదులు అలాంటి వ్యాఖ్యలు చేయరని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శనివారం 13.06.2026
www.mudranews.in | @mudranews



### భోజనం చేసిన వెంటనే పడుకోకండి

తిన్న తర్వాత కనీసం 2-3 గంటల వరకు నిటారుగా ఉండండి. దీంతో యాసిడ్ రిఫ్లక్స్ తగ్గుతుంది.






## వారాంతపు మార్కెట్ ను సద్వినియోగం చేసుకోవాలి

**- కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక**

__ముద్ర, నారాయణ పేట :__

జిల్లా కేంద్రంలోని సమీకృత మార్కెట్ సముదాయంలో కొనసాగనున్న వారాంతపు మార్కెట్ ను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక కోరారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో వారాంతపు మార్కెట్ ను శుక్రవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ రకాల సేంద్రీయ కూరగాయలు, పండ్లు, పూల ఉత్పత్తులు. ఆహార ధాన్యాలు, మహిళా సంఘాల ఉత్పత్తులు, రాగి లడ్డూలు, జనపనార సంచులు, మట్టి కుండలు, మట్టి ఆభరణాలు, పచ్చళ్ళు, వెదురు ఉత్పత్తులు, చేనేత చీరలు, హస్తకళ ఉత్పత్తులు, కళాకారుల కుమ్మరి ఉత్పత్తుల స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ప్రారంభించటానికి ముఖ్య ఉద్దేశ్యం నిరుపయోగంగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయాన్ని వినియోగంలోకి తీసుకు రావడంతో పాటు జిల్లాలో ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు పండించిన పంట ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి అని తెలిపారు. మున్సిపాలిటీ కమిషనర్, డిఆర్డిఏ, హార్టికల్చర్, అగ్రికల్చర్ అధికారులు సమన్వయంతో స్టాల్స్ ఏర్పాటు చేయించి మహిళా స్వయం సహాయ క సంఘాలు ఆర్థికంగా బలోపేతం అయ్యేలా ప్రోత్సహించాలని ఆదేశించారు.

మున్సిపత్ కమీషనర్ శంకర్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, కౌన్సిలర్ కందేన్ పల్లి సత్యమ్మ, కౌన్సిలర్ భరత్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచార నిందితుడిని ఎన్ కౌంటర్ చేయాలి

**- వీహెచ్ పీ జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్**

__ముద్ర, నారాయణ పేట :__

ఖమ్మం లో పసిపాపపై పశువులా వ్యవహరించిన నిందితుడు మహమ్మద్ గౌస్ ను ఎన్ కౌంటర్ చేయాలని విశ్వహిందూ పరిషత్ నారాయణపేట జిల్లా కార్య దర్శి కన్న శివకుమార్, టౌన్ ప్రెసిడెంట్ మురళి భట్టడ్, బజరంగ్దళ్ జిల్లా అధ్య క్షుడు శ్రవణ్, కడుదాస్ ప్రవీణ్ లు శుక్ర వారం ప్రకటనలో పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో బాలికపై జరిగిన అత్యాచారం, హత్యాయత్న ఘటన అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని, బాధితురాలి హెల్త్ బుల్లెట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమాజంలో ఇలాంటి దారుణ ఘటనలు పునరావృతం కాకుండా నిరోధించేందుకు శిక్షలు భయపడేలా ఉండాలని అభిప్రాయపడ్డారు.

నేరాలను ఖండించే విషయంలో కులం, మతం, రాజకీయ అనుబంధాలు ప్రామాణికంగా మారకూడదన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని, నిందితుడిపై జ్యుడీషియల్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## బాలికపై దారుణ ఘటనకు న్యాయం చేయాలి



**–విశ్వహిందూ పరిషత్ నాయకులు**

__ముద్ర ప్రతినిధి, నాగర్ కర్నూల్:__

ఖమ్మం జిల్లాలో మైనర్ బాలికపై జరిగిన దారుణ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ బాధ్యుడిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు శివయ్య గౌడ్, కార్యదర్శి బాలస్వామి, కోశాధికారి మిడిదొడ్డి చంద్రశేఖర్ మాట్లాడుతూ మహిళలు, బాలికలపై పెరుగుతున్న నేరాల నివారణకు ప్రభుత్వం మరింత కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. బాధిత కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించడంతో పాటు కుటుంబ సభ్యుల్లో ఒక రికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని వి జ్ఞప్తి చేశారు. నిందితుడికి చట్టం ప్రకారం అత్యంత కఠిన శిక్ష విధించి బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చే శారు. మహిళల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఇటు వంటి దారుణ ఘటనలు పునరావృతం కాకుండా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో వెంకటేశ్వర శర్మ, ప్రభాకర్ రెడ్డి, బుచ్చన్న, కండే సాయి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమంలో సబితా ఇంద్రారెడ్డి

__ముద్ర ప్రతినిధి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా:__

డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి తన క్యాంపు కార్యాలయం నుంచి ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం.. ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందిస్తామని పేర్కొన్నారు.




## ఎనిమిది మంది అంగన్ వాడీ సిబ్బంది సేవల రద్దు

**- విధుల పట్ల నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదు**

**- కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్**

__ముద్ర ప్రతినిధి, నాగర్ కర్నూల్:__


జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో క్రమశిక్షణను పటిష్టపరచడంతో పాటు లబ్ధిదారులకు నాణ్యమైన సేవలు అందించే లక్ష్యంతో జిల్లా పరిపాలన కీలక చర్యలు చేపట్టింది. దీర్ఘకాలంగా ఎలాంటి అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన 8 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల సేవలను ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.ఎంఎస్.నెం. 14 నిబంధనల మేరకు రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ తెలిపారు.

జిల్లాలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న కొంతమంది సిబ్బంది నెలల తరబడి, కొందరు సంవత్సరాల పాటు విధులకు హాజరు కాకపోవడం వల్ల కేంద్రాల నిర్వహణకు అంతరాయం కలిగినట్లు ఆయన పేర్కొన్నారు. సంబంధిత అధికారుల నివేదికలు, విచారణ అనంతరం శాఖాపరమైన చర్యలు తీసుకుని సేవల రద్దు నిర్ణయం అమలు చేసినట్లు తెలిపారు.

అచ్చంపేట, బల్మూర్, కొల్లాపూర్ ప్రాజెక్టుల పరిధిలో పనిచేస్తున్న కొంతమంది అంగన్‌వాడీ సిబ్బంది 2023 ఫిబ్రవరి నుంచి 2026 జనవరి వరకు వివిధ కాలా ల్లో విధులకు గైర్హాజరవుతున్నట్లు రికార్డులు వెల్లడించినట్లు తెలిపారు. సంబంధిత అధికారుల ప్రతిపాదనల మేరకు తొలగింపు చర్యలకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు.

సేవల రద్దుకు గురైన వారిలో అచ్చంపేట ప్రాజెక్టుకు చెందిన జి. వెంకటమ్మ, ఎస్. అరుణ, బల్మూర్ ప్రాజెక్టుకు చెందిన జి. సుల్తానమ్మ, జె. మహాలక్ష్మి , కొల్లాపూర్ ప్రాజెక్టుకు చెందిన సి. పద్మావతి, నిరంజన్ బెల్ల, కాశమ్మ, దర్జి బక్కమ్మ ఉన్నారు.





for unauthorized absence of duties.

The details of AWTs & AWHs long absconding to duties in the District are as follows.

| Sl.No | Name of the Project | Name of the Individual | AWT / AWH | Place of Working | Employee ID No | Date from which absconding | Remarks |
|---|---|---|---|---|---|---|---|
| 1 | Achampet | G.Venkatamma | AWT | Achampet-V | 114010005 | 20/01/2026 | |
| 2 | Achampet | S.Aruna | AWT | Amrabad-II | 114010074 | 06/05/2024 | |
| 3 | Balmoor | G.Sulthanamma | AWH | Veltoor-II | 314200031 | 01/02/2023 | |
| 4 | Balmoor | J.Mahalaxmi | AWH | Vallabhapoor | 628020015 | 06/06/2024 | |
| 5 | Kollapur | C.Padmavathi | AWT | Chinnakarpamula | 114170165 | 07/05/2024 | |
| 6 | Kollapur | Niranjanbee | AWT | Thirunampally | 114170190 | 17/10/2024 | |
| 7 | Kollapur | Kashamma | AWH | Chennapuraopally | 314170175 | 05/02/2025 | |
| 8 | Kollapur | Darji.Bakkamma | AWH | Patha Yaptla | 314170149 | 09/03/2025 | |

The above individuals are eligible for termination of services since they are long absconding to duties and these posts of AWTs & AWHs may be notified for fresh recruitment after termination of their services.

Submitted for approval of Termination of due above AWTs / AWHs.

GOMS No 14.pdf
achampet 5th venkatamma.pdf
amrabad 2 nd aruna.pdf
Padma Niranjan bee Kashamma bakkamma KLPR project.pdf
Vallabhapoor J. Mahalaxmi AWH.pdf

జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు తమ విధుల పట్ల పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. అనధికార గైర్హాజరు, విధుల పట్ల నిర్లక్ష్యం, క్రమశిక్షణా ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై భవిష్యత్తులో కూడా ఎలాంటి ఉపేక్ష లేకుండా నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రభుత్వ సేవల అమలులో పారదర్శకత, జవాబుదారీతనం, క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సూచించారు.

## ప్రాజెక్టుల భూసేకరణ వేగవంతం చేయాలి



**- కమిషనర్ శివకుమార్ నాయుడు**

__ముద్ర ప్రతినిధి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా:__

రాష్ట్రంలో అమలవుతున్న ప్రధాన సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పునరావాసం, పరిహారం చెల్లింపుల ప్రక్రియలను వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర రెవెన్యూ పునరావాసం, పునర్ఉపాధి, భూసేకరణ కమిషనర్ కె. శివకుమార్ నాయుడు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భం గా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి కమిషనర్‌కు స్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో మహా త్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథ కం, పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, దిండి ఎత్తిపోతల పథకం తదితర ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల పురోగతిని కమిషనర్ సమీక్షించారు.

భూసేకరణ, అవార్డుల జారీ, భూయజమానులకు పరిహారం చెల్లింపులు, పునరావాస చర్యలు, పెండింగ్ కేసుల పరిష్కారం వంటి అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని సూచించారు. ప్రభు త్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఈ సాగునీటి ప్రాజెక్టులు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. భూసేకరణ మరియు పునరావాస ప్రక్రియలు వేగంగా పూర్తయితే ప్రాజెక్టుల నిర్మాణ పనులు కూడా మరింత వేగం అందుకుంటాయని ఆయన పేర్కొన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో కందుకూరు, ఇబ్రహీంపట్నం రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు, నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇం జినీర్లు, ఆమనగల్లు, మాడ్గుల్ తహసీల్దార్లు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నకిలీ పత్తి విత్తనాల ముఠా గుట్టురట్టు

**- ముగ్గురి అరెస్ట్**

__ముద్ర, మల్కాజిగిరి:__

మల్కాజిగిరి ఎస్ఓటీ టీమ్–2, తిరుమలగిరి పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో నకిలీ పత్తి విత్తనాల తయారీ, విక్రయాల ముఠాను పట్టుకున్నారు. బోయిన్పల్లి వద్ద వాహన తనిఖీల్లో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి 12,800 నకిలీ పత్తి విత్తనాల ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుల సమా చారం మేరకు బండ్లగూడలోని కార్యాలయంలో దాడులు నిర్వహించి మరో 2, వేల కిలోల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో రితు సంపద సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ శివారెడ్డి, సేల్స్ ఆఫీసర్ బెంజిమెన్, గ్రాఫిక్ డిజైనర్ శ్రీనును అరెస్టు చేశారు. ఒక మారుతి ఈకో వాహనం, మూడు మొబైల్ ఫోన్లతో పాటు మొత్తం రూ.30 లక్షల విలువైన ఆస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నకిలీ విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని పోలీస్ కమిషనర్ సుమతి హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఓటిడిసిపి నంద్యాల నరసింహారెడ్డి, సీఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.




## వీధుల్లో వర్షపు నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**- జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్**

**ముద్ర, శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని వాటర్ లాగింగ్ పాయింట్లు, మల్కాం చెరువును జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్, ఉప కమిషనర్, ఇంజనీరింగ్, హైడ్రా, సాగునీటి శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా అధికారులు ప్రస్తుత క్షేత్రస్థాయి పరిస్థితులు, డ్రైనేజీ ప్రవాహ మార్గాలను క్షుణ్ణంగా పరిశీలించారు. వర్షాకాలంలో నీటి నిల్వ సమస్య తలెత్తకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యలపై చర్చించారు.

## సైబరాబాద్ ప్రెస్–పోలీస్ ఫ్రెండ్లీ క్రికెట్ లీగ్ ముగింపు

**- ఛాంపియన్‌గా పోలీస్ హంటర్స్**

__ముద్ర, శేరిలింగంపల్లి :__

సైబరాబాద్ పోలీస్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన సైబరాబాద్ ప్రెస్ అండ్ పోలీస్ ఫ్రెండ్లీ క్రికెట్ లీగ్–2026 విజయవంతంగా ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో పోలీస్ హంటర్స్ జట్టు 224 పరుగుల భారీ స్కోరు నమోదు చేసి, 225 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన క్రైమ్ వారియర్స్ జట్టును 73 పరుగులకే ఆలౌట్ చేసి ఘన విజయం సాధించింది. పోలీస్ హంటర్స్ ఆటగాడు అద్వైత్ 92 పరుగులు చేసి, రెండు వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. టోర్నమెంట్‌లో మొత్తం 180 పరు గులు చేసిన నరేష్‌కు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు లభించింది. విజేతలకు ట్రోఫీలు అందజేసిన సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ మాట్లాడారు. పోలీసు–మీడియా సంబంధాలను మరింత బలోపేతం చేయడమే ఈ టోర్నమెంట్ లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తామని వెల్లడించారు.




ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, శేరిలింగంపల్లి డీసీపీ శ్రీనివాస్, ఎస్బీ డీసీపీ సుధీంద్ర, హెడ్ క్వార్టర్ డీసీపీ సం జీవ్, సైబర్ క్రైమ్స్ డీసీపీ సాయి మనోహర్, శేరిలింగంపల్లి ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావు, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీలు హనుమంతరావు, షమీర్, ఆర్ఐలు మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి నుంచే బలమైన పునాదులు వేయాలి

**- మంత్రి జూపల్లి, ఎంపీ మల్లు రవి**

__ముద్ర ప్రతినిధి, నాగర్ కర్నూల్:__

ఓటరు జాబితాల సవరణ ప్రక్రియలో బూత్ లెవల్ ఏజెంట్లు అత్యంత బాధ్యతతో పనిచేయాలని, కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడంలో వారి పాత్ర కీలకమని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ డా. మల్లు రవి అన్నారు.

శుక్రవారం కొల్లాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై బి.ఎల్.ఏలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చూడటంతో పాటు, జాబితాల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు.



ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిక్కుడు వంశీకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు, గ్రామాల బి.ఎల్.ఏలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## మీనాక్షి నటరాజన్ పై బీజేపీ రాజకీయ కుట్ర

**- మంత్రి వాకిటి శ్రీహరి**

**ముద్ర, నారాయణపేట:** పెద్దల సభకు మీనాక్షి నటరాజన్ ను రానివ్వకూడదని బీజేపీ రాజకీయ కుట్ర పన్నిందని, రాజ్యాధికారం ఎవరికీ శాశ్వతం కాదని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రం సమీపంలోని సింగారం చౌరస్తాలో నిర్మాణంలో ఉన్న సమీకృత కలెక్టరేట్ భవన సముదాయాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వచ్చే ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ రోజు కలెక్టరేట్ సముదాయాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తామన్నారు. చిన్న కారణంతో మీనాక్షి నటరాజన్ నామినేషన్ రిజెక్ట్ అయ్యేలా బీజేపీ కుట్ర చేసిందని ఆరోపించారు. మీనాక్షి నటరాజన్ సంస్కారవంతురాలు, ఆదర్శవంతురాలని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయ నిర్ణేతలని, సంఖ్యాబలం లేకున్నా కూడా ఉద్దేశపూర్వకంగా నామినేషన్ తిరస్కరణ చేయించే కుట్ర చేశారని ఆరోపించారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శనివారం 13.06.2026
www.mudranews.in | @mudranews



## తగినంత నీరు తాగండి



రోజంతా సరిపడా నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. కడుపులో మంట కూడా తగ్గుతుంది.

## కాళేశ్వరం హుండీ ఆదాయం రూ.48.25 లక్షలు



**ముద్ర, మహాదేవపూర్ :** శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం హుండీలను కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్ ఆధ్వర్యంలో లెక్కించారు. హుండీల లెక్కింపు పర్యవేక్షణాధికారిగా యం. అనిల్ కుమార్ పాల్గొన్నారు. 2 నెలల15 రోజులకు గాను రూ.48,25,170 ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమంలో ఈవో మహేష్, పర్యవేక్షణాధికారి యం.అనిల్ కుమార్ , ధర్మకర్తలు గందెసిరి సత్యనారాయణ, సుంకరి సీతయ్య, ప్రశాంత్ రెడ్డి, శ్రీధర్ రావు, కుంభం పద్మ శ్యామసుందర్ దేవుడా, కాటం సత్తయ్య, దుర్గయ్య, యూనియన్ బ్యాంక్ సిబ్బంది, దేవస్థానం అర్చక స్వాములు, సిబ్బంది, లలిత సేవ సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు



**ముద్ర, కోరుట్ల;** కోరుట్ల పట్టణంలోని టిఫిన్ సెంటర్లలో, కిరాణా దుకాణాలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వారు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ స్వాధీన పరుచుకొని రూ.10 వేల జరిమానాలు విధించడంతో పాటు అవగాహన కల్పించారు. మున్సిపల్ కమీషనర్ వి. రాఘవేంద్ర, సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్ , ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, జవాన్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత




**ముద్ర ప్రతినిధి, జగిత్యాల:** పర్యావరణాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని మున్సిపల్ చైర్ పర్సన్ పిలుపునిచ్చారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ వేదికగా కాలుష్య నియంత్రణ మండలి సహకారంతో వీధి వ్యాపారులకు, పండ్ల వ్యాపారులకు ఉచితంగా జ్యూట్ బ్యాగుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీధి వ్యాపారులు తలచుకుంటేనే ప్లాస్టిక్ రహితంగా మార్చడం సాధ్యమవుతుందన్నారు. ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చేందుకు వ్యాపార కమిటీలు, అసోసియేషన్లు మున్సిపాలిటీతో భాగస్వామ్యం కావాలని కమిషనర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి నోడల్ ఆఫీసర్ మహేష్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, చందు, పట్టణ వీధి వ్యాపారులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన పురాణ ప్రవచన సప్తాహం



**ముద్ర, కోరుట్ల:** సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని వాసవీ కల్యాణ భవనంలో శ్రీ వామన మహా పురాణ ప్రవచన సప్తాహం వైభవంగా శుక్రవారం ముగిసింది. సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షుడు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ దంపతులు ప్రవచనకర్త డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ కు గురువందనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం 33 మంది పురోహిత దంపతులను సత్కరించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు, పురాణ నిర్వహణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కోశాధికారి రేగుంట రాజారాం, పురాణ కమిటీ కన్వీనర్ చౌదరి సూర్యకాంత్, కార్యదర్శి రాచమడుగు శ్రీనివాస్ రావు, వాసవి దేవాలయ అధ్యక్షులు పడిగెల పవన్, నీలి కాశీనాథ్, కోటగిరి ప్రసాద్ పాల్గొన్నారు.

## సర్ పై బీఎల్ఏలకు అవగాహన

**ముద్ర, కోరుట్ల:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు శుక్రవారం కోరుట్ల పట్టణ కావేరి గార్డెన్ లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పై బిఎల్ఏ లకు అవగాహన శిక్షణ కార్యక్రమం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ ఛైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు పీసీసీ సర్ పరిశీలకులు రుద్ర సంతోష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు హాజరై సర్ పై బిఎల్ఏ లకు అవగాహన కల్పించారు. సర్ కిట్లను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క బిఎల్ఏ వద్ద పిసిసి అందజేసిన కిట్లు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. సర్వే బిఎల్ఏ లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఎన్నికల సంఘం అధికారులు నిర్వహించిన సర్ కార్యక్రమంలో లక్షలాది మంది ఓట్లు గల్లంతయ్యాయని తెలిపారు. బిఎల్ఏ లు ప్రత్యేక శ్రద్ధ వహించి అర్హులైన వారి ఓట్లు రద్దు కాకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య, పిసిసి జాయింట్ సెక్రటరీ బండ శంకర్, కోరుట్ల, మెట్పెల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, రైసోద్దీన్, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, వైస్ చైర్మన్ షాహిద్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**ముద్ర, కోరుట్ల:** ఇబ్రహీంపట్నం మండలం అమ్మకపేట గ్రామ శివారులో ఆర్మూర్ పట్టణానికి చెందిన ఎస్డీ హాజీ (32) అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. 5న మోర్తాడు గ్రామంలో పెయింటింగ్ వర్క్ కోసమని అతని స్నేహితులతో కలిసి వచ్చాడు. 8న పని చేసే స్థలం నుంచి వెళ్లి తిరిగి రాలేదు. అతని ఫోన్ స్విచాఫ్ వచ్చింది. అమ్మకపేట గ్రామ శివారులోని పరంపోగు గుట్ట వద్ద ఒక మృతదేహాన్ని చూసినట్లు ఎం.డి. రంజాన్, బద్దం వెంకటేష్ పోలీసులకు సమాచారం అందించగా, ఇబ్రహీంపట్నం ఎస్ఐ నవీన్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని మృతుడి అన్న ఎస్డీ ఇర్ఫాన్ కు సమాచారం అందించారు. తమ్ముడు హాజీ కి మూర్ఛ వ్యాధి ఉందని, వడదెబ్బ కారణంగా గాని మూర్ఛ వ్యాధి వల్ల గాని మరే ఇతర కారణాల వల్ల గాని మరణించి ఉండొచ్చని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఆలయ హుండీ లెక్కింపు

**ముద్ర, కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని శ్రీ సాయిరామ దేవాలయంలో గురువారం ఆలయ మహా మండపంలో హుండీలు విప్పి లెక్కించగా రూ.2,12,878 నగదు, 900 మిల్లీ గ్రాముల మిశ్రమ బంగారం, 400 గ్రాములు మిశ్రమ వెండి వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. దేవాదాయ శాఖ జగిత్యాల డివిజన్ పర్యవేక్షకులు ఏం. రాజమౌళి, అర్చక సిబ్బంది, పట్టణ పుర ప్రముఖులు, సేవా భక్తులు పాల్గొన్నట్లు ఈవో కాంత రెడ్డి తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**ముద్ర ప్రతినిధి, నిర్మల్:** నిర్మల్ నియోజకవర్గం లోని 40 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి శ్రీహరి రావు పంపిణీ చేశారు. 40 మంది లబ్ధిదారులకు రూ.10.40 వేల విలువైన చెక్కులను అందజేశారు.

# పరీక్షా పేపర్ల లీకులపై కేంద్రం స్పందించాలి

**విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న లీకుల మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**పేపర్ లీకేజీ పై నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి**

**- వైద్యుల అంజన్ కుమార్**




**ముద్ర, కరీంనగర్:** దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే సీబీఎస్, నీట్ వంటి ప్రతిష్టాత్మక పరీక్షల పేపర్లు పదేపదే లీక్ అవుతుండడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు & కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ గారు ఆవేదన వ్యక్తం చేశారు."నీట్ ఫలితాలలో అవకతవకలు సీబీఎస్ఈ, జేఈఈ మెయిన్స్ పేపర్ లీకేజీలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నేడు ఎన్ఎస్యుఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఇమ్రాన్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమానికి వైద్యుల అంజన్ కుమార్ మరియు ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి హాజరై విద్యార్థులతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ "కేంద్ర ప్రభుత్వ సంస్థల నిర్వహణలో జరుగుతున్న పరీక్షల్లోనే పేపర్లు లీక్ అవడం దురదృష్టకరం. రాత్రింబవళ్లు కష్టపడి చదివే పేద, మధ్య తరగతి విద్యార్థుల కలలను ఈ లీకుల మాఫియా నాశనం చేస్తోంది. ఒక్కో లీకు వల్ల 20–25 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతోంది. తల్లిదండ్రులు లక్షలు ఖర్చు పెట్టి కోచింగ్‌లకు పంపితే, చివరికి పేపర్ లీక్ అయ్యి పరీక్ష రద్దవడం అన్యాయం" అని ఆయన మండిపడ్డారు.డిమాండ్లు:1. సీబీఎస్, నీట్, UGC–NET వంటి అన్ని కేంద్ర పరీక్షల లీకులపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి.2. లీకులకు కారణమైన వ్యక్తులు, సంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన శిక్షలు వేయాలి.3. బాధిత విద్యార్థులకు న్యాయం చేసేలా తిరిగి పరీక్ష నిర్వహణకు అయ్యే పూర్తి ఖర్చును కేంద్ర ప్రభుత్వమే భరించాలి.4. భవిష్యత్తులో లీకులు జరగకుండా పరీక్షా విధానంలో పూర్తి పారదర్శకత, సాంకేతిక భద్రత ఏర్పాట్లు చేయాలి.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని, లేనిపక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని కాంగ్రెస్ పార్టీ హెచ్చరిస్తోందని అంజన్ కుమార్ గారు తెలిపారు.

# లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారానికి కృషి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.వి.పి. సూర్యచంద్రకళ**




**మహాదేవపూర్, ముద్ర:**జూన్ ఇరవై తారీఖున నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్పర్సన్, ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి ఎస్.వి.పి. సూర్యచంద్రకళ కోరారు. పోలీసు అధికారులు, న్యాయవాదులతో శుక్రవారం వేరు వేరుగా సమావేశాన్ని నిర్వహించారు. కేసుల పరిష్కారంలో రాజీ మార్గాన్ని ప్రోత్సహించాలని అన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో కేసులోని ఇరువర్గాలవారు స్నేహపూర్వక వాతావరణంలో తమ కేసులను పరిష్కారం చేసుకుంటే విలువైన సమయం, డబ్బులు వృధా కావని, మనశ్శాంతిని పొందవచ్చని పేర్కొన్నారు, సివిల్ కేసుల్లో రాజీ పడ్డవారికి కోర్టు ఫీజు కట్టినచో, తిరిగి ఇవ్వబడుతుందని న్యాయమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి.అఖిల, గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్, అడిషనల్ ఎస్.పి, ఏ.నరేష్ కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపురం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆకుల రాములు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇందారపు శివకుమార్, డి.ఎస్.పీ లు సంపత్ రావు, సూర్యనారాయణ, ఎక్సయిజ్ అధికారులు, సి.ఐ లు, ఎస్సై లు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పుప్పాల శ్రీనివాస్, న్యాయవాదులు కే. చిరంజీవి, రత్నం కిరణ్, మొయినుద్దీన్, వసంత, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది, కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

**బాల కార్మిక నిర్మూలనకై సమష్టి కృషి చేయాలి**

పరిశ్రమలలో పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించి వారి బంగారు భవితను కాపాడాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.వి.పి. సూర్యచంద్రకళ పోలీసు అధికారులను కోరారు. బాల కార్మిక వ్యతిరేక దినోత్సవంను పురస్కరించుకొని పోలీసు అధికారులతో చర్చించారు. జిల్లాలోని వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్న బాలలను గుర్తించి వారిని రక్షించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. పారా లీగల్ వలంటీర్లు, కార్మిక శాఖ, రెవిన్యూ శాఖ అధికారుల సమన్వయంతో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల, అడిషనల్ ఎస్పీ ఏ. నరేష్ కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపురం శ్రీనివాస్, డి.ఎస్.పి లు సంపత్ రావు, సూర్యనారాయణ, సి.ఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

## జగిత్యాల రైతుకు ఉత్తమ రైతు అవార్డు




**ముద్ర ప్రతినిధి, జగిత్యాల:** వ్యవసాయ విశ్వ విద్యాలయం (పి జె టి ఏ యు) వారి 62వ ఫౌండేషన్ డే సందర్భంగా జగిత్యాల జిల్లా వెల్దుర్తి గ్రామ రైతు కోలుగోని రామకిషన్ కు ఉత్తమ రైతు అవార్డు తీసుకున్నారు. శుక్రవారం హైదరాబాదులో నిర్వహించిన ఫౌండేషన్ డే కార్యక్రమంలో యూనివర్సిటీ ఉపకులపతి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో ఈ పురస్కారం అందజేశారు. రైతు రామకిషన్ వరి, మొక్కజొన్న, నువ్వులు, పసుపు వంటి పంటలను పండిస్తూ, శాస్త్రవేత్తల సలహాలను పాటిస్తూ, డ్రిప్పు పద్ధతిని ఉపయోగించి, తక్కువ నీటిని ఉపయోగించి, అధిక దిగుబడి నిచ్చే పంట రకాలను వేస్తూ, ఆరుతడి పద్ధతిలో వరి సాగు చేస్తూ, అధిక దిగుబడిని, లాభాలను అర్జిస్తున్నారు. అంతేకాక కూరగాయల సాగులో ఆధునిక సాంకేతిక పద్ధతులతో సాగుచేస్తూ అధిక దిగుబడిని సాధించి రైతులందరికీ ఆదర్శంగా నిలిచినందుకుగాను, ఉత్తమ రైతు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా పొలస సహాయ వ్యవసాయ సంచాలకులు డా. ఏ వెంకట్ రెడ్డి వెల్దుర్తి గ్రామ అభ్యుదయ రైతు కె.రామకిషన్ ను ప్రత్యేకంగా అభినందించారు.

## ఆత్మీయ సత్కారం అందుకున్న మున్సిపల్ చైర్మన్




**ముద్ర, కోరుట్ల:** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని చంపాపేట్ సాము సరస్వతి గార్డెన్స్‌లో నిర్వహించిన "అభినందన సత్కారం" కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రిని సన్మానించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో ఆర్యవైశ్య సమాజం నుండి ప్రజాప్రతినిధిగా ఎన్నికై, ప్రజలకు విశేష సేవలందిస్తున్నందుకు గాను ఈ సత్కారం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ సభాధ్యక్షత వహించగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి.వెంకటేష్, లింబాద్రి ని శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. ఈ మహోత్సవంలో రాష్ట్ర నూతన కార్యవర్గ పదవీ ప్రమాణ స్వీకారంతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా గెలుపొందిన పలువురు ఆర్యవైశ్య ప్రజాప్రతినిధులను సత్కరించారు. ఆర్యవైశ్య మహాసభ ప్రము ఖులు, ప్రజాప్రతినిధులు సమాజ బంధువులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి

**నిర్మల్ కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**ముద్ర ప్రతినిధి, నిర్మల్:** జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని కలెక్టర్ భవేశ్ మిశ్రా వెల్లడించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఒక లక్షా 58 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంటను కొనుగోలు చేసి, గోదాములకు తరలించినట్లు వివరించారు. ఒక లక్షా 75 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి మిల్లులు, గోదాములకు తరలించినట్లు పేర్కొన్నారు. 30 వేల మెట్రిక్ టన్నుల జొన్న పంట దిగుబడి రాగా, ఇప్పటికే 20 వేల మెట్రిక్ టన్నుల జొన్న పంటను కొనుగోలు చేశామని, మిగిలిన ధాన్యాన్ని మరో మూడు రోజుల్లో పూర్తిగా కొనుగోలు చేస్తామని తెలిపారు. పంట కొనుగోలుకు సంబంధించి, డబ్బులను ఎప్పటికప్పుడు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని వివరించారు. క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి చేయగలిగామని చెప్పారు. రానున్న పంట కాలానికి సంబంధించి రైతులకు ఎరువుల కొరత రాకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రైతులెవరూ కూడా యూరియా లభ్యతపై ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని, జిల్లాలో సరిపడినంత యూరియా అందుబాటులో ఉందని అన్నారు. ప్రస్తుతం 10734 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. రైతులు వారి అవసరాన్ని బట్టి యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోవాలని చెప్పారు. ప్రతి ఎరువుల దుకాణం వద్ద ప్రత్యేకంగా ఒక పోస్టరును అందుబాటులో ఉంచుతామని, ఇందులో ఎరువుల ధరలు, తదితర వివరాలు ప్రదర్శించబడతాన్నారు. రైతుల వద్ద ఎరువుల కోసం అధిక ధరలు వసూలు చేస్తే 8977751754 నంబరును సంప్రదించవచ్చునని వివరించారు. ఎరువుల దుకాణదారులు, రైతుల వద్ద నుంచి అధిక డబ్బులు తీసుకోరాదని హెచ్చరించారు. అధిక డబ్బులు తీసుకునే దుకాణదారులపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఇప్పటికే అధిక ధరలకు ఎరువులను విక్రయించిన పలు దుకాణదారులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈనెల 26వ తేదీ నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభమవుతున్నందున, ప్రజలకు ఈ ప్రక్రియపై మీడియా మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో పౌర సరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, మార్క్ ఫెడ్ డీఎం మహేష్, డిఆర్డిఓ విజయలక్ష్మి, హార్టికల్చర్ అధికారి రమణ తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో 60 కుట్టు మిషన్లు దగ్ధం



**ముద్ర ప్రతినిధి, జగిత్యాల:** జగిత్యాల పట్టణంలోని మార్కెట్ వెనుక ప్రాంతంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా గంగాధర్ అనే కుట్టు మిషన్ల వ్యాపారికి చెందిన ఇల్లు అగ్నికి ఆహుతైంది. అయితే ప్రమాద సమయానికి ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ఇంట్లో ఉన్న సుమారు 60 కొత్త కుట్టు మిషన్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో దాదాపు రూ.8 లక్షల మేర నష్టం జరిగినట్లు బాధి తులు పేర్కొన్నారు. జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన ఇంటిని పరిశీలించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కమిషనర్ సత్య ప్రణవ్ ఉన్నారు.

సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
శనివారం 13.06.2026
www.mudranews.in | @mudranews



## టీ, కాఫీ పరిమితం చేయండి

అధికంగా కెఫిన్ తీసుకోవడం ఎసిడిటీకి కారణమవుతుంది. వీలైనంత వరకు తగ్గించడం మంచిది.



## అంగరంగ వైభవంగా సహస్ర కుంకుమార్చన

స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శుక్రవారం శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా అర్చక స్వాములు నిర్వహించారు. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించారు. సాయంత్రం శ్రీ పద్మావతి అమ్మవారి కి సహస్ర కుంకుమార్చన సేవ అర్చక స్వాములు నిర్వహించారు.

ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి



# ఓట్లు, సీట్ల వేటలో 'కేంద్రం' దొంగదారి

- కాంగ్రెస్ బలంగా ఉన్న చోట ఓట్ల తొలగింపునకు కుట్ర
- బీహార్, బెంగాల్ ఫార్ములా తెలంగాణలో ప్రయోగిస్తున్నారు
- కేంద్ర దర్యాప్తు సంస్థలతో ప్రతిపక్ష ప్రభుత్వాలపై దాడి
- పాలేరు 'బి.ఎల్.ఏ'ల శిక్షణ శిబిరంలో మంత్రి పొంగులేటి



**ముద్రప్రతినిధి, ఖమ్మం :** రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ఘటన ప్రజాస్వామ్యానికి విరుద్ధమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి దక్కాల్సిన ఒక రాజ్యసభ స్థానాన్ని అక్రమంగా దొంగిలించారని ఆరోపిస్తూ, "నిన్నటి వరకు ఓట్లను దొంగిలించిన వారు.. ఇప్పుడు ఏకంగా సీట్లనే దొంగిలించే స్థాయికి దిగజారారు" అని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.టీపీసీసీ ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లకు నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ అవగాహన శిక్షణ శిబిరంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రతిపక్ష పార్టీలను, బీజేపీయేతర రాష్ట్ర ప్రభుత్వాలను లక్ష్యంగా చేసుకుని ప్రజాస్వామ్య విరుద్ధ చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్ఐఆర్ (Special Intensive Revision) ప్రక్రియపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన మంత్రి, కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్న ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఓట్లను 'ఫేక్ ఓట్లు'గా చిత్రీకరించి జాబితాల నుంచి తొలగించే కుట్ర జరుగుతోందన్నారు. వయస్సు వంటి చిన్నపాటి సాంకేతిక కారణాలను చూపించి ఓటర్ల హక్కులను హరించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఇప్పటికే బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఇదే విధానాన్ని అమలు చేశారని, ఇప్పుడు తెలంగాణలోనూ అదే ఫార్ములాను ప్రయోగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ చర్యలను కాంగ్రెస్ కార్యకర్తలు గట్టిగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.సీబీఐ, ఈడీ, ఆదాయపు పన్ను శాఖ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారని మంత్రి ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను బెదిరించి, ఇతర రాష్ట్రాల్లో ప్రభుత్వాలను అస్థిరపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు జరిగే ఓటర్ల జాబితా పరిశీలన, ఓట్ మ్యాపింగ్ ప్రక్రియలో కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉద్యోగాలు, విద్యా అవసరాల కోసం ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్ల పేర్లు తొలగించే అవకాశం ఉందని, అధికారులు గ్రామాలకు రాకముందే వారిని సమాచారం ఇచ్చి హాజరయ్యేలా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, పీసీసీ ప్రతినిధిసుధాకర్, ఖమ్మం టౌన్ ప్రెసిడెంట్, ఏదులాపురం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, 291 బూత్‌ల బి.ఎల్.ఏలు పాల్గొన్నారు.

### విద్యుత్ రంగ అభివృద్ధికి పెద్దపీట

విద్యుత్ రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.శుక్రవారం తిరుమలాయపాలెం 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో రూ.3 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న 0.8 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ కు, విద్యుత్ నియంత్రికల మరమ్మత్తు కేంద్రానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ పేదల సంక్షేమం, అభివృద్ధే రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. గతంలో విద్యుత్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, రాత్రి వేళల్లో విద్యుత్ సరఫరా కారణంగా పొలాలకు వెళ్లిన రైతులు పాముకాటుకు గురయ్యే వారని తెలిపారు. మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తోందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు. గత రెండున్నరేళ్లలో పాలేరు నియోజక వర్గంలో విద్యుత్ శాఖ అభివృద్ధి పనుల కోసం రూ.37.38 కోట్ల వ్యయం చేసినట్లు వెల్లడించారు. అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. చెక్కుల పంపిణి... అనంతరం తిరుమలాయపాలెం ఎంపిడిఓ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, విద్యుత్ శాఖ ఎస్.ఈ. శ్రీనివాసచారీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### ఫ్రైడే డ్రైడే లో జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపల్ చైర్మన్




**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు, భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ అన్నారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 24వ వార్డు దోబివాడ శివాలయం, 25వ వార్డు లోని బగాయత్ పాత గోళాలలో మురికినీటిని సిబ్బందితో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ రోజు నీటిని ఆ రోజూ వాడుకోవాలని కలుషితమైన నీటిని వడడం వల్ల అనారోగ్యా లు వస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. చంద్ర ప్రకాష్ రెడ్డి, వార్డు సభ్యులు చల్లగురుగుల కృష్ణవేణి రఘుబాబు, బెండె స్వరూప లాల్ రాజ్, యం. డి. లయాక్ అహ్మద్, అధికారులు, నాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

## డబుల్ లైన్ రోడ్డు బ్రిడ్జ్ పనులకు శంకుస్థాపన



**ముద్ర ప్రతినిధి, సూర్యాపేట:** పిల్లలమర్రి ప్రజల కొరకు రూ.28 లక్షల వ్యయంతో ఓ అండ్ ఎం నిధుల ద్వారా నిర్మించనున్న డి ఎల్ ఆర్ వి డబుల్ లైన్ రోడ్డు పనులకు ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులుఈ సందర్భంగా పిల్లలమర్రి ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు బోర్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలమర్రి అభివృద్దే లక్ష్యంగా మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు.11వ వార్డు కౌన్సిలర్ కోడి నాగరాజు యాదవ్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీమ్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, వెక్కంటి శేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఎడ్ల గంగాభవాని, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలిమినేటి అభినయ్ నాయుడు, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, జిల్లా కాంగ్రెస్ గుణగంటి సతీష్, నాయకులు పాల్గొన్నారు.

## హత్యాచారం చేసిన వాడిని ఎన్‌కౌంటర్ చేయాలి




**ముద్ర ప్రతినిధి, సూర్యాపేట:** ఖమ్మం జిల్లాలో మైనర్‌పై హత్యాచార ఘటనకు పాల్పడ్డ నింధితుడిని ఎన్‌కౌంటర్ చేయాలని విశ్వహిందూ పరిషత్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కారింగుల ఉపేందర్ తెలిపారు. మహ్మద్ గౌస్ అత్యాచారం చేసి ఆధారాలు లేకుండా చేయాలని రెండో అంతస్తు నుంచి కిందకు పడేసి తనకు సంబంధం లేనట్లుగా ప్రవర్తించాడని ఆరోపించారు. బాధితురాలికి, ఆమె కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రాంత మాతృశక్తి సహా సంయోజిక సద్ది శ్రీవాణి, నల్గొండ విభాగం మాతృశక్తి విభాగ్ సంయోజిక బుద్దే సత్యవతి, జిల్లా ప్రధాన కార్యదర్శి రచ్చ సతీష్, భజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ నవీన్, మాతృ శక్తి సంయోజిక సూర్యాపేట జిల్లా కీర్తి సుధారాణి, రౌతు కావ్య, తమ్మనబోయిన హేమ, ఉమా, బానోత్ బాలకృష్ణ పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా మారుస్తాం




**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి:** ప్లాస్టిక్ వాడకం తగ్గించి జీవ విచ్ఛిన్నత చెందే వస్తువులను వినియోగించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 లో భాగంగా నల్లగొండ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో శుక్రవారం భువనగిరి రైతు బజార్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు, వ్యాపారులు, వినియోగదారులు పాల్గొన్న కార్యక్రమంలో నల్లగొండ రీజినల్ ఆఫీస్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఎం.వెంకన్న మాట్లాడుతూ తడి పొడి చెత్తను వేరు చేసి సేకరించే అలవాటు చేసుకోవాలని కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ జీవ విచ్ఛిన్నత చెందే సంచులే భవిష్యత్తు బాట గా పేలగర్కొన్నారు. ప్లాస్టిక్ లేని పరిసరాలు ఆరోగ్యకరమైన జీవనం కు మార్గం సుగమం అన్నారు. ఒక క్లాత్ బ్యాగ్ వాడితే 100 ప్లాస్టిక్ కవర్ తగ్గుతాయి అన్నారు.పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగం పర్యావరణ కాలుష్యంతో జీవరాశి కి ముప్పు వాటిలనుందని అందరూ బట్ట సంచులను వాడాలని నిషేధిత ప్లాస్టిక్ కవర్ లు వినియోగించితే భవిష్యత్తు తరాల మనుగడ ప్రశ్నార్థకం కానుందని బట్ట సంచులను మాత్రమే వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.చంద్ర ప్రకాష్ రెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎనలిస్ట్ దొంత తేజస్విని, కౌన్సిలర్ లియాకత్ అహ్మద్, పిసిబి ఫీల్డ్ అసిస్టెంట్ బి రాజేందర్, రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ సాయి కిషోర్ పాల్గొన్నారు.

## పోలీసుల ఆరోగ్యానికి ప్రాధాన్యం



**ముద్ర ప్రతినిధి, ఖమ్మం :** పోలీసు సిబ్బంది, వారి కుటుంబాల ఆరోగ్యానికి పోలీస్ శాఖ ప్రాధాన్యమిస్తోందని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ఏఆర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో హైదరాబాద్ యశోద ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఈసీజీ, టూడీ ఈకో వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య శిభిరాన్ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉంటేనే విధులను సక్రమంగా నిర్వహించగలుగుతారని, కుటుంబం లో ప్రశాంత ఉంటుందన్నారు. స్వీయ ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. విధినిర్వహణలో పోలీస్ సిబ్బంది ఎదుర్కొనే ఒత్తిడి కారణంగా గుండె జబ్బులు, ప్రాణాంతక సమస్యలను ముందుగానే గుర్తించి నివారించడానికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమైన గుండె వైద్య పరీక్షలు ఈసీజీ,టూడీ ఈకో పరీక్షలను యశోద వంటి ప్రముఖ ఆసుపత్రుల సహకారంతో ఉచిత మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి, సిబ్బందికి ఈ ఆరోగ్య ప్రొఫైల్స్‌ను అందిస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రముఖ యశోద హాస్పిటల్ గుండె వైద్య నిపుణులు భరత్ రెడ్డి, సీనియర్ మేనేజర్ వినయ్ కుమార్, ఏస్బి ఏసీపీ మహేష్, ఏ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ, ఏటీసీలలో అడ్మిషన్ల గడువు పెంపు

**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** 2026-27/28 సంవత్సరంనకు భువనగిరిలోని ప్రభుత్వ ఐటిఐ, ఏటీసీ లో మొదటి విడత అడ్మిషన్ల గడువు పొడగించిన్నట్లు ప్రిన్సిపాల్ వి. లలిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి విడత అడ్మిషన్లకు దరఖాస్తు ఈ నెల 30 వరకు పొడగించిన్నట్లు వెబ్సైట్ https:-//iti.telangana.gov.in నందు అర్హులైన (8వ, 10వ తరగతులు పాసైన ) ఆసక్తిగల అభ్యర్థులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోగలరని ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## డ్రై డే– ఫ్రైడే ప్రతి శుక్రవారం నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**ముద్ర, యాదగిరిగుట్ట :** వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లాల్లో ప్రతివారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీ 7వ వార్డులో నిర్వహించిన "డ్రై డే ఫ్రైడే" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పాల్గొన్నారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లాలో ప్రతి వారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అని అన్నారు. ఇళ్లలోని నీటి ట్యాంకులు, పాత డబ్బాలు పాత్రలు వంటి వాటిలో నిల్వ ఉండే నీటిని పూర్తిగా తొలగించి శుభ్రపరచాలని సూచించారు. అలాగే కూలర్లను తరచుగా శుభ్రం చేయడం కొబ్బరి చెక్కలు,పాత టైర్లు వంటి వ్యర్థాలను తొలగించడం ద్వారా దోమల పెరుగుదలను అరికట్టవచ్చన్నారు.ప్రతి కాలనీలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడంతో పాటు దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా డెంగ్యూ వ్యాధికి కారణమయ్యే దోమలు శుభ్రమైన నిల్వ నీటిలోనే పెరుగుతాయని, వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాలనీలలో ఉన్న ఓపెన్ డ్రైనేజీలలో ఆయిల్ బాల్స్ వేయాలని అధికారులకు సూచించారు.దోమల నివారణ చర్యలను నిరంతరం కొనసాగించాలని చెప్పారు. అనంతరం కాలనీలో అసంపూర్తిగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించి, మున్సిపల్ సిబ్బందితో వీలైనంత త్వరగా డ్రైనేజీ వ్యవస్థ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, చైర్మన్ గుండ్లపల్లి వాణి భరత్, వైస్ చైర్మన్ బరిగే రమ్య రామచందర్, కౌన్సిలర్లు బోడ రాధా, బూడిద మధు, కాటబత్తిని స్వప్న ఆంజనేయులు, పేరబోయిన సత్యనారాయణ, ముక్కెర్ల మల్లేష్, డాక్టర్ పావని, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, ప్రజలు, పాల్గొన్నారు.

### ఒత్తిడి తగ్గించుకోండి

మానసిక ఒత్తిడి కూడా ఎసిడిటీని పెంచుతుంది. యోగా, ధ్యానం వంటి అలవాట్లు ఉపశమనం కలిగిస్తాయి.





## పంచాయతీ సిబ్బందికి
# మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి

**- సీఐటీయూ డిమాండ్**

**ముద్ర ప్రతినిధి, సిద్దిపేట :**

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సిద్దిపేట జిల్లాలో పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం లో సీనియర్ అసిస్టెంట్ కొండయ్య కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాల స్వామి హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల మెడకు ఉరితాడుగా ఉన్న మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన విధంగా పంచాయతీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి స్వయంగా హామీ ఇచ్చిన ప్రతినెలా ఒకటవ తేదీన వేతనాలు గ్రీన్ ఛానల్ ద్వారా వారి అకౌంట్లోనే జమ చేయాలన్నారు. పంచాయతీ సిబ్బందిని అందరిని రెండవ పిఆర్సిలో గుర్తించాలన్నారు. జీవో నెం. 51 సవరించి చేయాలని ప్రత్యేక స్టేటస్ కల్పించాలని ప్రమాదం జరిగిన కార్మికులకు నష్టపరిహారం 20 లక్షలు ఇవ్వాలని కుటుంబ సభ్యులలో వారి స్థానంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ప్రతి పంచాయతీ సిబ్బందికి ఇన్సూరెన్స్ కల్పించాలన్నారు. మరణించిన కార్మికుల దహన సంస్కారాలకు రూ.30 వేలు చెల్లించాలని పంచాయతీ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్ల స్థలాలు ఇండ్లు డబల్ బెడ్ రూమ్ లు కేటాయించాలని కోరారు. జిల్లాలో అనేక పంచాయతీలలో ఐదు నుండి ఎనిమిది నెలల వరకు బకాయి వేతనాలు ఉన్నాయని తక్షణమేత చెల్లించాలని డిమాండ్ చేశారు. చనిపోయిన కుటుంబాల వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకే అవకాశం కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవి కుమార్, యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అమ్ముల బాల్ నర్సయ్య, తునికి మహేష్, కోశాధికారి చిట్యాల కనకయ్య, మహిళ కన్వీనర్ కనకవ్వ, ఉపాధ్యక్షులు ప్రభాకర్, లక్ష్మణ్, సమ్మయ్య, నర్సిములు, యాదయ్య, కొమురయ్య, రాజకుమార్, అండాలు, సాయన్న,తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఘటనపై నిందితుడికి కఠిన శిక్షించాలి




**ముద్ర ప్రతినిధి, సిద్దిపేట:**

ఖమ్మం జిల్లాలో 12 ఏళ్ల బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడిన నిందితుడిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని సిద్దిపేట విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ నాయకులు డిమాండ్ చేశారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో తెలంగాణ గో రక్షక్ దళ్ రాష్ట్ర సభ్యుడు గ్యాదరి రాజారాం మాట్లాడుతూ, ఖమ్మం పట్టణంలో జరిగిన ఈ దారుణ ఘటన సమాజం తలదించుకునేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత బాలికకు న్యాయం జరిగేలా ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుని, నిందితుడికి చట్టప్రకారం అత్యంత కఠిన శిక్ష విధించాలని కోరారు. మహిళలు, చిన్నారుల భద్రత విషయంలో ప్రభుత్వం మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు నేరస్థులపై వేగవంతమైన విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా భజరంగ్ దళ్ సంయోజక్ బైరి మురళి, బోనాల శ్రీనివాస్, పొదిల శ్రీనివాస్, అజయ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## వ్యాస రచనలో ప్రతిభ చూపిన
# విద్యార్థినులకు సర్టిఫికెట్లు అందజేత




**ముద్ర ప్రతినిధి, మెదక్:**

ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా స్థానిక గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో పర్యావరణ పరిరక్షణపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు మెదక్ డి.ఎఫ్.ఓ జోజి సర్టిఫికెట్లను అందజేశారు. ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫ్.ఆర్.ఓ గణేష్, బీట్ ఆఫీసర్ రాములు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలను నియంత్రించాలి

**- కలెక్టర్ ప్రతిమా సింగ్**

**ముద్ర ప్రతినిధి, మెదక్:**

మత్తు పదార్థాలను నియంత్రించాలని, రోడ్డు భద్రత నియమాలను ఉల్లంఘించొద్దని కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లో జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ, రహదారి భద్రతా చర్యల అమలు, మత్తు పదార్థాల నిర్మూలనపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి అవసరమైన హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్టులు వినియోగించడం, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. జిల్లాలో మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు, యువతలో మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచి, చట్ట విరుద్ధంగా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్డు భద్రత, మత్తు పదార్థాల నిర్మూలన విషయంలో ప్రతి శాఖ తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో ఆర్అండ్ బి ఈఈ వేణు, డీఎస్పీలు, జిల్లా రవాణా శాఖ అధికారి, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం నిర్వహించాలి

**- ఎస్పీ శ్రీనివాసరావు**
**- మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ తనిఖీ**

**ముద్ర ప్రతినిధి, మెదక్:**

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం నిర్వహించాలని ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు సూచించారు. మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, పెండింగ్ కేసులు, నేర నియంత్రణ చర్యలు, సిబ్బంది విధి నిర్వహణ తదితర అంశా లను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను సమీక్షించిన ఎస్పీ, వాటి దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కేసుల విచారణలో నిర్లక్ష్యం లేకుండా సమయపాలనతో విధులు నిర్వహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు చేపడుతున్న చర్యలపై తెలుసుకున్నారు. ట్రాఫిక్ నియంత్రణ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు నిరంత రం నిర్వహించాలని ఆదేశించారు. ప్రమా దాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్య కూడళ్లు, వ్యాపార ప్రాంతాలు, ప్రమాదకర ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఎప్పటికప్పుడు పనిచేసేలా చూడాలని సూచించారు. నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని తెలిపారు.

టౌన్ సీఐ మహేష్, ఎస్పీ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.






## యాలాల పోలీస్ స్టేషన్ సందర్శించిన జిల్లా ఎస్పీ

**ముద్ర, తాండూర్ ప్రతినిధి.** వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం లోని యాలాల పోలీసు స్టేషన్ ను ఎస్పీ స్నేహ మెహ్రా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేసి వాటి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్న ఎస్పీ, వారి సేవలను అభినందించారు. ముఖ్యంగా యాలాల ఎస్సై విఠల్ రెడ్డి పనితీరు ప్రశంసనీయంగా ఉందని పేర్కొంటూ ప్రత్యేకంగా అభినందించారు. పోలీసు సిబ్బంది ఇదే విధంగా క్రమశిక్షణతో, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఎస్పీ సూచించారు. ప్రజల్లో పోలీసు శాఖపై విశ్వాసాన్ని పెంపొందించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య పాల్గొన్నారు. యాలాల పోలీసు స్టేషన్ ఏఎస్సై రాంచందర్, హెడ్ కానిస్టేబుల్ నర్సిములు, సిబ్బంది మున్నయ్య, శ్రీనివాస్ గౌడ్, హన్మంతు, మహేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, వినయ్, జగదీష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# చెంచు మహిళలతో ఆప్యాయంగా కలెక్టర్ ముచ్చట

**- చిన్నారి ఆరోగ్యంపై ఆరా.. నెలవారి టీకాలపై అవగాహన కల్పించిన హేమంత్ కేశవ్ పాటిల్**

**ముద్ర ప్రతినిధి, నాగర్ కర్నూల్:**

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని మున్ననూరు గ్రామంలో చెంచు మహిళలతో ఆప్యాయంగా ముచ్చటించారు. శుక్రవారం సాయంత్రం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి సమీక్ష సమావేశానికి హాజరైన కలెక్టర్‌ను తమ సమస్యలను తెలియజేసేందుకు వచ్చిన చెంచు మహిళలను ఆయన సాదరంగా పలకరించి, వారి సమస్యలను ఓపికగా విన్నారు. ఈ సందర్భంగా మహిళలతో పాటు వచ్చిన చిన్నారిని గమనించిన కలెక్టర్, చిన్నారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. వయస్సుకు అనుగుణంగా అవసరమైన అన్ని టీకాలు వేయించారా అని తల్లిని అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో టీకాల ప్రాధాన్యత ఎంతో కీలకమని పేర్కొంటూ, ప్రభుత్వ వైద్యశాఖ అందిస్తున్న ఉచిత టీకా సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం చెంచు మహిళల జీవన పరిస్థితులు, సంక్షేమ అవసరాలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలపై కలెక్టర్ చర్చించారు. మహిళలు ప్రస్తావించిన అంశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.



# రైతులకు స్ప్రింక్లర్ పైపుల పంపిణీ



**ముద్ర ప్రతినిధి, తెల్కపల్లి :**

వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. తెల్కపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ వ్యవసాయ ప్రోత్సాహక కార్యక్రమాల్లో భాగంగా మండలానికి చెందిన అర్హులైన రైతులకు స్ప్రింక్లర్ పైపులను ఆయన పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నీటి వనరులను పొదుపుగా వినియోగిస్తూ తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించేందుకు స్ప్రింక్లర్ సాగు విధానం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చుకోవాలని సూచించారు. రైతుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రశేఖర్, ఉప సర్పంచ్ శ్రీనివాసులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండ పర్వతాలు, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ యాదయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# కర్క నాగరాజుకు 'గ్లోబల్ ఐకాన్ 2026' అవార్డు

**ముద్ర కూకట్ పల్లి :**

కూకట్‌పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి మరియు పీజేఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు, మూసాపేట్ డివిజన్‌కు చెందిన ప్రముఖ సామాజిక నాయకుడు కర్క నాగరాజుకు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. ఆయన సామాజిక సేవ, ట్రేడ్ గానూ 'అనేలిప్ గ్రూప్' సంస్థ ప్రతిష్టాత్మక 'గ్లోబల్ ఐకాన్ అవార్డు 2026'కు ఎంపిక చేసింది. గోవా రాజధాని పనాజీలోని కన్వెన్షన్ హాల్ లో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో గోవా రాష్ట్ర సామాజిక సంక్షేమ శాఖ మంత్రి సుభాష్ పాల్ దేశాయ్, శ్రీలంక మిస్ ఎర్త్ వియానా పీటర్స్జ చేతుల మీదుగా కర్క నాగరాజు ఈ అవార్డును, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అవార్డు అందుకున్న అనంతరం కర్క నాగరాజు మీడియాతో మాట్లాడుతూ సామాజిక సేవ, ట్రేడ్ యూనియన్ ద్వారా కార్మికులకు చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసిన అనేలిప్ గ్రూప్ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. ఈ గౌరవం తనకు మరింత బాధ్యతను పెంచిందని, ఈ క్షణం జీవితంలో ఒక చిరస్మరణీయ మైలురాయని, నాయకత్వం అంటే కేవలం పదవి కాదు.. బాధ్యత, అంకితభావమని నమ్ముతానని అన్నారు. తనకు అండగా నిలిచిన కార్మికులకు, మద్దతుదారులకు, కుటుంబ సభ్యులకు ఈ అవార్డును అంకితం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.




Printed and published by Executive Director Aliminati Indra Reddy, on behalf of M/s Networth Media Private Limited. Printed at Colour Dot Graphics, Ali cafe X Road, Amberpet, Hyderabad-500013.
Published at H. No.6-3-569/2, unit 4A Fourth Floor, Kamadhenu. Rockdale compound, Somajiguda, Hyderabad-500082 Editor Y Narender Reddy. RNI No: TELTEL/2013/50413. email mudradailys@gmail.com